# బీఆర్‌ఎస్‌తోనే నల్లమల అభివృద్ధి



తుర్కపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- టికెట్లు అమ్ముకొనేటోళ్లను నమ్ముకుంటే నాశనమే..
- మూడోసారి అచ్చంపేట గడ్డపై ఎగిరేది గులాబీ జెండే..
- నల్లమల లిఫ్టుతో నియోజకవర్గం సస్యశ్యామం చేస్తాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- అమ్రాబాద్ మండలంలో ఇంటింటి ప్రచారం
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

అమ్రాబాద్, అక్టోబర్ 19 : బీఆర్‌ఎస్ పాలనతోనే నల్లమల ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని, మూడో సారి అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగురుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. గురువారం అమ్రాబాద్ మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్ననూర్, వెంకటేశ్వర్లబావి, తుర్కపల్లి, మాచారం, జంగంనెడ్డిపల్లి తదితర గ్రామాల్లో తిరిగి ఓటర్లను కలిసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది ఏమీలేదని, తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేండ్లలోనే బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనపడుతుందన్నారు. కాంగ్రెస్ నేటికీ అభ్యర్థులను ప్రకటించకుండా టికెట్లను అమ్ముకొనే పనిలోనే ఉందని, టికెట్లను అమ్ముకొనే వారు రాష్ర్టాన్ని సైతం అమ్ముకోరన్న గ్యారెంటి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజలు దీనిని గమనించాలని తమ అమూల్యమైన ఓటును రాష్ర్టాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న బీఆర్‌ఎస్, కారు గుర్తుకు వేసి మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. స్థానికులం అని చెప్పుకొనే స్థానిక ప్రతి పక్షనేత వరుసుగా 4 సార్లు ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో శ్రీశైలం నుంచి నల్లమల ప్రాంతం గుండా నల్గొండకు స్వరంగమార్గాన తీసుకెళ్లన ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుకు అప్పటి ఈ ప్రాంతం కాంగ్రెస్ నేత డబ్బుల సంచులు తెచ్చుకొని ఈ నల్లమలకు అన్యాయం చేశారని ఆరోపించారు. నల్లమలకు త్వరలో లిఫ్టు ద్వారా సాగునీటిని అందించి అచ్చంపేట నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. అధికారం కోసం అలివి కాని హామీలు ప్రకటించింది కాంగ్రెస్ అని, బీఆర్‌ఎస్ మాత్రం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచిందని వివరించారు. అదేవిధంగా ఈనెల 26న అచ్చంపేటకు సీఎం కేసీఆర్ రానున్నారని, ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగసభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. అనంతరం మన్ననూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు పదిమంది ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, చెన్నకేశవులు, సర్పంచులు శ్రీరాంనాయక్, శారద, రాజారాం, జావెద్, ఎంపీటీసీలతోపాటు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

### ఎల్మపల్లిలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం

అచ్చంపేట, అక్టోబర్ 19 : అమ్రాబాద్ మండలం ఎల్మపల్లిలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆ గ్రామానికి వెళ్లగా గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ సొంత గ్రామమైన ఎల్మపల్లిలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు మరింత ఆదరణ కనిపించడంతో బీఆర్‌ఎస్ శ్రేణులలో జోష్ నింపింది. ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి అందరినీ పేరుపేరున పలకరించి తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. తెలంగాణ వచ్చిన తరువాతే గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని ఎమ్మెల్యేకు వివరించగా ఈ సారి అమ్రాబాద్ గడ్డకు సాగునీరు తీసుకువచ్చి రైతుల పాదాలు కడుగుతానని ఎమ్మెల్యే ప్రకటించగా గ్రామస్తులు మద్దతు తెలిపారు. మాకు పార్టీలు ముఖ్యం కాదని అభివృద్ధి చేసేవారికే అండగా ఉంటామని గ్రామస్తులు సంకేతం ఇచ్చారు. గ్రామంలో ఎమ్మెల్యేకు మంచి ఆదరణ లభించింది. సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న వారందరూ కేసీఆర్‌కు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకుఆ కర్షితులై..

- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు , కార్యకర్తలు
- గెలుపే లక్ష్యంగా పని చేయాలి : ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, అక్టోబర్ 19 : తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీ నేతలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. గురువారం మండలంలోని గొరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జి, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వంద మంది కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్‌తోపాటు మండల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా తాడూరు మండలంలోని ఐతోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, గోవిందాయిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మొత్తం వంద మందికి పైగా కాంగ్రెస్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

### కుమ్మెరలో బీజేపీకి షాక్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19: నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెరలో బీజేపీ కార్యకర్తలు ఆ పార్టీకి షాకిచ్చారు. గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు పలువురు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీయే అధికారంలో రావాలని ముక్తకంఠంతో నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని, బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో నాయకులు, కార్యకర్తలు, కే ఆనంద్, కే సతీశ్, సీ లక్ష్మణ్, ఎండీ సమీ ర్, ఎండీ హైమద్, డీ అనిల్ , ఎం మల్లేశ్, సీ శ్రీకాంత్, కే అనిల్, ఎస్ సిద్ధు, ఎస్, ధర్మారెడ్డి, ఎండీ పరాన్, ఏ రాజు, ఎస్ రాము, కే నిరంజన్, ఎస్ భగవంత్, పీ విజ య్, కే శివకుమార్, ఎం శివకుమార్, ఎండీ సర్దార్, ఎండీ మాసూం, డీ శేఖర్, శ్రీకాంత్, భూపతి చారి, తిరుమలచారి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# కొనసాగుతున్న పోలీసుల తనిఖీలు

- చెక్‌పోస్టుల వద్ద పట్టుబడిన రూ.13.54 లక్షలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19: తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పా టు చేసిన చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు కొనసాగుతున్నాయని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు జరుగుతున్నాయని, బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు మధ్యరాత్రి జరిపిన తనిఖీల్లో నగదు, మద్యం పట్టుబడినట్లు వెల్లడించారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఆరు చెక్ పోస్టులు, ఒక ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టు, 5 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. తనిఖీల్లో 17మంది నుంచి క్యాష్ సీజ్ కేసులు చేసి 13,54,770 లక్షలు సీజ్ చేయడం జరిగిందన్నారు. 18 లిక్కర్ కేసులు చేసి 306.34 లిటర్స్ మద్యంను సీజ్ చేశామని, అందులో 53.25 లీటర్ సారా, 253.09 లీటర్ల బీర్లు సీజ్ చేసినట్లు, లిక్కర్ ధర రూ. 1,22, 618 ఉంటుందన్నారు. 15 కేసులు నమోదు చేసి 40మందిని బైండోవర్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.



కొల్లాపూర్‌లో రూ.10 లక్షలతో ధనలక్ష్మీదేవిగా అలంకరించిన నిర్వాహకులు

# స్కందమాతా.. యశస్వినీ


- స్కందమాతాగాద ర్శనమిచ్చిన భ్రామరి
- శేషవాహనంపైము క్కంటీశుడు

శ్రీశైలం, అక్టోబర్ 19 : శ్రీశైలంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా జరిపిస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. ఐదో రోజైన గురువారం భ్రమరాంబాదేవి స్కందమాతగా భక్తులను అనుగ్రహించింది. స్కందమాతగా చతుర్భుజాలు కలిగి పద్మం, కమలం, అభయహస్తం, ఒడిలో బాల షణ్ముఖుడైన కుమారస్వామి (స్కందుడు)ని ధరించి భక్తులకు దర్శనమివ్వగా శేషవాహనంపై శ్రీశైల మల్లన్నతో కలిసి భక్తులను కరుణించింది. ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో శేషవాహనం అధిష్టించిన భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి వారికి ప్రధాన అర్చకులు వేదపండితులు వాహనసేవను వైభవంగా జరిపించారు. అలంకికృతమైన స్కందమాత మల్లికార్జున స్వామిఅమ్మవార్లను భక్తులు కనువిందుగా దర్శించుకొన్నారు. గ్రామోత్సవంలో భాగంగా ఉత్సవ మూర్తులు శేషవాహనంపై గంగాధర మండపం నుంచి మొదులుకొని నంది మండపం మీదుగా బయలు వీరభద్రస్వామి వరకు విహరిస్తూ భక్తాదులను కరుణించారు. గ్రామోత్సవంలో నాదస్వరం, మహిళా వీరగాని కన్నడ జానపద కళాప్రదర్శన, రాజభటుల వేషాలు, కేరళ వారి కథాకళి వేషాలు, తప్పెట చిందు, లంబాడి నృత్యం, కాళికా నృత్యం, చెక్కభజన, కోలాటం, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లగ్రోవి, త్రిశూలం, జేగంట, కురమడోలు, కొమ్ము, నందికోలు సేవ మొదలగు వివిధ రకాల విన్యాసాలతో ఆద్యంతం కనులపండువగా సాగింది. ఉత్సవం తరువాత సువాసిని పూజ, కాళరాత్రిపూజ మంత్రపుష్పంతోపాటు తీర్థప్రసాద వితరణ, ఆదిదంపతులకు ఆస్థానసేవ జరిపించారు. కార్యక్రమంలో ఈవో పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీశైలప్రభ సంపాదకులు అనిల్‌కుమార్, ఏఈవోలు మోహన్, హరిదాసు, రవికుమార్, స్వాములు ఉన్నారు.

### ధనలక్ష్మీదేవీ అలంకరణలో..

కొల్లాపూర్, అక్టోబర్ 19 : కొల్లాపూర్ పట్టణంలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరిదేల శమీవృక్ష ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధనలక్ష్మి అలంకరణలో దుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ.పదిలక్షలతో అమ్మవారిని ధనలక్ష్మిదేవీగా అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులతోపాటు మహిళలు పాల్గొన్నారు.

# స్కంద మాతగా జోగుళాంబాదేవి



జోగుళాంబ జిల్లా అలంపూర్ క్షేత్రంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగాజరుగుతున్నాయి. గురువా రం జోగుళాంబ దేవి స్కంద మాత అలంకరణలో దర్శనమిచ్చింది. భక్తులు తరలొచ్చి అమ్మవారిని దర్శించుకొని తన్మయత్వం చెందారు.

- అలంపూర్, అక్టోబర్ 19